

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దారి, దూరం, పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు పట్టు సమయం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీల్ చైర్, ర్యాంపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.


మంగళవారం
హైదరాబాద్
18.02.2025

సంపుటి : 15 సంచిక: 161
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక




# తెలంగాణ జాతికి కేసీఆర్ హీరో

- ఆయన మళ్లీ సీఎం కావాలన్నది ప్రజల ఆకాంక్ష
- 60 లక్షల గులాబీ దండు ఇందుకోసమే గట్టిగా పనిచేయాలి
- కార్యకర్తలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్ లో ఘనంగా మాజీ సీఎం బర్త్ డే వేడుకలు
- కేసీఆర్ అంటే 4 కోట్ల మంది ప్రజల భావోద్వేగమన్న హరీశ్ రావు

**చట్టం,హైదరాబాద్:** తెలంగాణ జాతికి మాజీ సీఎం కేసీఆర్ హీరో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో సోమవారం వేడుకలు నిర్వహించారు. 71 కిలోల భారీ కేక్‌ను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు కట్ చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్.. తెలంగాణ కారణజన్ముడు. ఆయన మళ్లీ సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు గట్టిగా పనిచేద్దాం. రానున్న మూడున్నరేళ్లు 60 లక్షల గులాబీ దండు.. ఇదే లక్ష్యంతో ముందుకెళ్లాలి. కారణజన్ముడైన కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతం. కేసీఆర్ ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు. ఎవరి మద్దతు లేదు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

### కేసీఆర్ కు తెలంగాణతో పేగుబంధం

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అంటూ ఆమరణ దీక్షకు దిగారని గుర్తుచేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చిన కేంద్రం తెలంగాణ ప్రకటించిందని వెల్లడించారు. తెచ్చుకున్న తెలంగాణను అద్భుతంగా తయారు చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. మా కేసీఆరే మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్, తెలంగాణ ప్రజల నడుమ ఉన్నది పేగుబంధమని చెప్పారు. రేవంత్ రెడ్డి తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# టీచర్ల పక్షాన పోరాడింది బీజేపీనే

- కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ కొట్లాడలేదు
- మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతున్నది
- బీఆర్ఎస్ పనైపోయింది.. అందుకే అభ్యర్థిని నిలబెట్టలేదు
- టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్యను గెలిపించాలి
- పిలుపునిచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కాంగ్రెస్ సర్కారుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ కేంద్రమంత్రి
- రాష్ట్ర మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేశారంటూ ఫైర్
- ప్రతి పనికి 15 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు

**చట్టం,కరీంనగర్:** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. టీచర్ల పక్షాన కాంగ్రెస్ ఎన్నడూ పోరాడలేదని.. బీజేపీ మాత్రమే టీచర్ల కోసం కొట్లాడిందని ఆయన గుర్తు చేశారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్న మల్క కొమరయ్యను గెలిపించాలని ఆయన కోరారు. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం కరీంనగర్ లోని కొండా సత్య లక్ష్మీగార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలోని బీజేపీ మండలాధ్యక్షులతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్ వ్యవహరిస్తున్న తీరు చూస్తే ప్రభుత్వం ఉంటదో ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఐఏఎస్‌లు మూడు తప్పులు చేస్తున్నారని అనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ముఖ్యమంత్రే ఒప్పుకున్నట్లయిందన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని బండి సంజయ్ పేర్కొన్నారు. కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపక, పట్టభద్రుల ఓటర్లంతా కలిసి బాకీల కాంగ్రెస్ సర్కారును బండకేసి బాదాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. 'బీజేపీ కొత్త మండలాధ్యక్షులుగా నియమితులైన తర్వాత తొలిసారిగా ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ దమ్ము చూపించండి. పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు అభ్యర్థులు దొరకక బయట నుంచి అద్దెకు అభ్యర్థులను తెచ్చుకున్నాయి. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదు. ఈసారి 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం ఖాయం. ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేదాకా బీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉంది. నిరుద్యోగులు, టీచర్లు, ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది మేమే. 317 జీవోపై దీక్ష చేస్తే నా ఆఫీస్ గేటును గ్యాస్ కట్టర్లతో కట్ చేయించి టియర్ గ్యాస్ వదిలి అద్దాలు పగలకొట్టి లాఠీఛార్జ్ చేయించారు. అద్దాలు కాలికి గుచ్చుకుని రక్తమోడుతున్నా కనికరం లేకుండా బరబరా గుంజుకుపోయి జైలుకు పంపారు. ఉద్యోగుల పీఆర్సీ, టీఏ, డీఏల కోసం, ప్రతినెలా జీతాలివ్వాలని కొట్లాడి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ ను ఇందిరా పార్క్‌కు గుంజుకొచ్చిన చరిత్ర బీజేపీదే. గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడింది బీజేపీయే. కాంగ్రెస్ ఎన్నడైనా కొట్లాడిందా? ఆ పార్టీ నాయకులు టీచర్లు, నిరుద్యోగుల కోసం ఎన్నడైనా జైలుకు వెళ్లారా?' అని బండి సంజయ్ ప్రశ్నించారు. కుల గణన పేరుతో కాంగ్రెస్ పార్టీ కొరివితో తలగొక్కోంటోందని బండి సంజయ్ మండిపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపితే కేంద్రం ఎట్లా ఆమోదిస్తుందని ఆయన ప్రశ్నించారు. 'ముస్లింలను బీసీల్లో ఎట్లా కలుపుతారు? వారిని బీసీ జాబితా నుంచి తీసివేస్తే ఆ బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. లేకుంటే ఆమోదించే ప్రసక్తే లేదు' అని బండి సంజయ్ తేల్చి చెప్పారు. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై తనకు అవగాహన ఉన్నదని.. తనను గెలిపిస్తే వారి పక్షాన నిలబడి పోరాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్ పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచాం

- వారం రోజుల్లో 131 వెహికల్స్ సీజ్ చేశాం
- 129 కేసులు నమోదు చేసి.. రూ.26 లక్షలు ఫైన్ వేశాం: శ్రీధర్

**చట్టం, హైదరాబాద్:** నగరానికి వచ్చే అన్ని మార్గాల్లో ఇసుక వాహనాలపై పర్యవేక్షణ పెంచామని తెలంగాణ గనుల శాఖ చీఫ్ సెక్రటరీ శ్రీధర్ తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి 1,529 వాహనాలు పరిశీలించి 129 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. 131 వాహనాలు సీజ్ చేసి.. రూ.26లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. సోమవారం సెక్రటేరియట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీధర్ మాట్లాడారు. 'ఇసుక అక్రమ రవాణాపై ఇసుక రీచ్‌ల్లో సిబ్బందితో పర్యవేక్షిస్తున్నాం. హైదరాబాద్ వచ్చే అన్ని మార్గాల్లో ఇసుక వాహనాలపై పర్యవేక్షణ పెంచాం. ఇసుక అక్రమ రవాణా కట్టడికి జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. జిల్లాల్లోని అన్ని రీచ్‌ల్లో కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్డీవోల పర్యవేక్షణ ఉంటుంది. గతంలో స్లాట్ల విధానంలో రోజులో 23 గంటలే ఇసుక అమ్మకాలు ఉండగా.. సీఎం ఆదేశాలతో 24గంటల పాటు ఆన్‌లైన్ ద్వారా ఇసుక అమ్మకాలు జరుపుతున్నాం. 25 ఇసుక రీచ్‌ల్లో సీసీ కెమెరాల ద్వారా 24గంటల పర్యవేక్షణ నిర్వహిస్తున్నాం. రీచ్‌ల్లో పరిస్థితిపై కమాండ్ కంట్రోల్ కేంద్రం, కలెక్టర్ల పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రతిరీచ్‌లో నెలన్నరలో సీసీకెమెరాలు ఏర్పాటుచేస్తాం. ప్రతి రీచ్‌లో వేబ్రిడ్జి, ప్రతి వాహనానికీ జీపీఎస్ ఏర్పాటు చేస్తాం. ఇసుక అక్రమాలపై వాట్సప్, ఫోన్ ద్వారా ఫిర్యాదులకు అవకాశం. వీడియోల ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు 98480 94373, 70939 14343'అని శ్రీధర్ సూచించారు.


# ఐదేళ్లు రేవంతే మా సీఎం..

- బీసీలు ఏదో ఒకరోజు సీఎం అవుతారు
- కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ హాట్ కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని.. ప్రస్తుతానికి ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డినే మా సీఎం అంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం గాంధీభవన్ లో ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా కొనసాగుతారని తేల్చిచెప్పారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలని రాహుల్ గాంధీ ధృఢ సంకల్పంతో ఉన్నారని.. అందులో భాగంగా ఏదో ఒక రోజు బీసీల నుంచి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రాబోతున్నారని.. ఒక బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అన్ని ఎన్నికలు బీసీల చుట్టే తిరుగుతాయని స్పష్టం చేశారు. కేబినెట్ విస్తరణలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కులగణన చేపట్టామని.. బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే బిల్లును పార్లమెంటులో ఆమోదించేలా చూడాలన్నారు. తాము తీసుకువస్తున్న బీసీ రిజర్వేషన్స్ బిల్లును 9వ షెడ్యూల్ లో పెట్టేలా ప్రధాని మోదీని ఒప్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మహేశ్ కుమార్ సవాల్ విసిరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేలా మోదీతో మాట్లాడాలన్నారు.

**తొందరలోనే బీసీ సీఎం: అజయ్ సింగ్**

తెలంగాణ రాష్ట్రానికి తొందరలోనే బీసీ వ్యక్తి సీఎం అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలుగుతుందని.. ఇదొక గేమ్ చేంజర్ గా ఉండబోతుందని అన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్నత స్థానాల్లో ఓబీసీలు లేరని.. ఆయా పోస్టుల్లో ఉన్నత కులాల వారే ఉన్నారని తెలిపారు. దేశంలో 1 శాతం జనాభా ఉన్న ఉన్నత కులాల వారే 40 శాతం దేశ సంపద ఉందన్నారు. అన్ని భారీ పరిశ్రమలు వారి చేతుల్లోనే ఉన్నాయని.. వీటిని ఎలాగైనా దేశంలోని అన్ని కులాల వారికి అందజేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు.





CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# అరుదైన మహానాయకుడు తొలి సిఎం కేసీఆర్

- ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షను తన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్టాన్ని సాధించారు
- రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు
- కేసీఆర్ జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**చట్టం రామగుండం :** మూడు తరాలు కొట్లాడినా నెరవేరని ఆకాంక్ష...మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష... ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షను తన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్టాన్ని సాధించారు. కేసీఆర్ సాధించిన తెలంగాణను పదేళ్ల పాటు అనితర సాధ్యంగా పాలించారని ప్రపంచ చరిత్ర అరుదైన మహనాయకులు కేసీఆర్ వారి జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో 71 మంది రక్తదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మొక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సత్కారం చేశారు. ఈశ్వర కృప ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. జయదుర్గదేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కోట్ల గొంతుకలను ఏకంజేసి సబ్బండవర్గాలను జట్టుకట్టి దాస్య శృంఖలాలు తెంపి విజయ బావుటా ఎగరవేసారని ఆరవై ఏళ్ల అకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలన లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దని, అన్నివర్గాల ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని చావుకు ఎదురెల్లి పోరాటం చేసిన యోధుడు కేసీఆర్ అన్నారు. రైతుబంధు, తెలంగాణ బాపు కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మూల విజయ రెడ్డి, బాదె అంజలి, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, పి.టి స్వామి, గోపు అయిలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చే వేణు, చల్లా రవీందర్ రెడ్డి, మెతుకు దేవరాజ్, సట్టు శ్రీనివాస్, రాకం వేణు, దొమ్మెటీ వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, బండారి ప్రవీన్, కొడి రామకృష్ణ, బచ్చాల రాములు, వడ్లకొండ మహేందర్, ఆవునూరి వెంకటేష్, చింటూ, యాసర్ల తిమోతి, ఆతరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒలింపిక్ అధ్యక్షులు



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం సందర్భంగా ఆయన నివాస గృహములో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాజిరెడ్డి జన్మదినం సందర్బంగా అయన నివాసం బి అర్ ఎస్ కార్యకర్తలతో కొలహలం గా మారింది. సంజీవ రెడ్డి తో పాటు బోర్గం మాజీ సర్పంచ్ ఈగ శ్రీనివాస్ రెడ్డి, బోర్గం బి అర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నర్సారెడ్డి, బాల్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి, బి అర్ ఎస్ మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ నాభి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజావాణికి 98 ఫిర్యాదులు**
**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 98 పిర్యాదులు సమర్పించారని వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు ఆసరా పెన్షన్లు ఇరిగేషన్ భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా వాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌదను జయప్రదం చేయండి



**టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్**

**చట్టం రామగుండం:** తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది అర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని టివిఏసి ఆధ్వర్యంలో ఈ నెల 20 న తలపెట్టిన చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు రామగుండం మల్యాలపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులతో కల్సి చలో విద్యుత్ సౌధ వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ.... విద్యుత్ సంస్థలో పనిచేస్తూ అందరికీ వెలుగును అందిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల జీవితాలు ఉద్యోగ భద్రత లేక ఆవేదన లో ఉన్నారని ఆవేదన చెందారు. విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్టేనేట్ పోస్టులని ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో ఆర్టిజన్ కార్మికులకు అధికారంలోకి వెంటనే ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 20వ తేదీన విద్యుత్ సౌధ వద్ద సిఎండికి వేలాది మందితో మెమొరాడం కూడా ఇవ్వడం జరుగుతుంది. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవుల మహేష్, సందీప్, జి.కిరణ్, ఏ.శ్యామ్, ఆంజద్,ప్రసాద్, నాగరాజు, కృష్ణ,జి .శ్రీను, డి రవి, కే.శ్రీను, ఎన్.శంకర్, సాంబ, నర్సయ్య, కుమార్ ,ప్రసాద్, నాగరాజు సత్తయ్య, కే నాగరాజు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని ఓ గుర్తు తెలియని వ్యక్తి (60) సుమారు వయసు ఉంటుందని ఇతను బాసర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో భిక్షటన చేస్తూ తమ జీవనం కొనసాగించే వారని అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా మృతునికి తెల్లటి చొక్కా నల్లటి ప్యాంటు ధరించి ఉన్నట్లు ఎవరైనా శవాన్ని గుర్తించిన వారు వివరాలకై స్థానిక బాసర ఎస్సై గణేష్ ను సంప్రదించాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**చట్టం, జహీరాబాద్:** జహీరాబాద్ చిరాగ్ పల్లి పోలీసులు సోమవారం నాడు చిరాగ్పల్లి పోలీసులు మరియు సివిల్ సప్లమ్ అధికారులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గల ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద వహనాలు తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలకు సంఫరా చేసే రేషన్ బియ్యం అక్రమంగా హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు లారీలో 275.00 క్వింటాల్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని లారీ యజమాని మొహమ్మద్ జాకీర్, లారీ డ్రైవర్ భీమయ్యలపై చిరాగ్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యత్యము నిధుల సేకరణ సమావేశం



**చట్టం రామగుండం :**రామగుండం నగర యాదవ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని యాదవ సంఘం భవనములు యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు, నిధుల సేకరణ కార్యక్రమ సమావేశం నిర్వహించడం జరిగింది. నగర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మెండి లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర నాయకులు గోపు ఐలయ్య యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ కొమురయ్య యాదవ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మేకల నర్సయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... ట్రస్ట్ సభ్యులుగా, ట్రస్టీలుగా నమోదు చేసుకోవాలని, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలకు అందించడమే కాకుండా వేరే ప్రజల ఎడల ఔనత్యాన్ని చూపిస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఉచిత వైద్య సౌకర్యాలను కూడా అందించే స్థాయికి ట్రస్ట్ వచ్చిందని కావున రామగుండం నగరంలో ఉన్నటువంటి యాదవులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం కావాలని పిలుపునిస్తూ, ప్రస్తుతం అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపునిచ్చి ఈరోజు ఇన్కమ్ టాక్స్ కడుతున్న వారికి ట్రస్ట్ విరాళం వచ్చినట్టు అయితే వారికి వారు కట్టే ట్యాక్స్ లో 50 శాతం రాయితీ ఉంటుందని, దీనిని టాక్సిన్ కట్టే యాదవులందరూ ఉపయోగించుకొని పేద ప్రజలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గుంపుల తిరుపతి యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, ఆర్కే యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, రాజ్ కుమార్ యాదవ్, అల్లి కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ పొందిన సందర్భంగా మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతి యాదవ్ లను సంఘ భవనంలో సన్మానించారు.

## తెలంగాణను మోసం చేస్తున్న ప్రభుత్వం



**మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**

**చట్టం, కామారెడ్డి ప్రతినిధి :** కెసిఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి పనులు జరిగాయి ఆయన పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించారు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాటల ప్రభుత్వం కొనసాగుతుందని కల్లబల్లి మాటలతో అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి యూత్ విభాగం అధ్యక్షుడు భాను ప్రసాద్, నాయకులు గేరిగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జన్మదిన వేడుకలు



చట్టం, భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ మాజీ,ముఖ్యమంత్రి ,కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బల్గురు తిరుపతిరావు మాట్లాడుతూ.రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టినరోజున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. . కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ,సీనియర్ నాయకుడు చదువు అన్నారెడ్డి మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ,కొడారి రమేష్,మాజీ జెడ్పిటిసి, సదయ్య , మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, గడ్డం రాజు గౌడ్, నై నకంటి రామ్ రెడ్డి, మహమ్మ మహమ్మద్ యాకూబ్, కత్తి రాజగౌడ్,అరెల్లి రమేష్, ఇంగ్లీ రాజు, గుడిమిళ్ళ రమేష్, కౌడగాని శ్రీనివాస్, నల్ల బీమ్ జగన్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేషాల రాజు పటేల్, మండల నాయకులు, అనుముల శ్రీధర్ రెడ్డి, గంట దేవేందర్ రెడ్డి, దేవుని కుమార్, చిలుక మారి శ్రీనివాస్, చెక్క శ్రీధర్, లడే రాజు, నైన కంటి కేశవరెడ్డి,జన్నే కమలాకర్, అన్నా రెడ్డి, రామస్వామి, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**చట్టం, పరకాల:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు.అంతకుముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు. జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు. త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది, సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరుగాంచి, దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించబడుతున్నాడని అన్నారు. బాల్యం నుండే సేవా భావము కలిగి, శాకాహారిగా, బ్రహ్మచారిగా, సంఘసంస్కర్తగా, బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేరుగాంచారని తెలిపారు. సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30వేల నిధులు వెచ్చించినదని, బంజారా సోదరులు వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు అని అన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిది అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం, ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, డెబ్బై ఒకటవ జన్మదిన సందర్భంగా మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, ఆధ్వర్యంలో స్థానిక నందికేశ్వరాలయంలో ప్రత్యేక పూజ, అర్చన, రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ వెల్మల్ రాజన్న, సీనియర్ నాయకులు బాలగంగాధర్, దారం సురేష్, సర్పంచులు రామారావు, మురళి, ఉపసర్పంచ్ భరత్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పరి భూమేష్, శ్రీను, గణేష్, సంతోష్, తిలక్, రాజేందర్, రవి, శేఖర్, అశోక్, చిన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం, పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కి నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**చట్టం, పరకాల:** రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన అపర భగీరథుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు పరకాలలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని సివిల్ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో ఒడిదొడుకులు ఎదురొడ్డి సాధించిన మహానేత కేసీఆర్ అనీ, ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్రాన్నికీ,దేశానికి, మరిన్ని సేవలు చేయాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అడప రాము, మాజీ ఏఎంసి డైరెక్టర్ నక్క చిరంజీవి, శతరాసి సనత్, హమీద్, ఇంగిలి వీరేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ నిర్మాత బాపు కెసిఆర్ మళ్ళీ రావాలి

- బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు
- అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ
- మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** బంట్వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి "కేసీఆర్" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పెద్ద కొడుకు లాంటి కేసీఆర్ కాదనుకొని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, కష్టం తెలియకుండా రైతులకు అన్ని తానే చూసుకున్న కెసిఆర్ లేకపోవడంతొ రైతాంగం తో పాటు అన్ని రంగాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్ళీ కెసిఆర్ తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ప్రజా సమస్యల పైన గొంతెత్తి గర్జిస్తూ... ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచులు రవి, వీరయ్య, మాజీ వార్డు మెంబెర్ అశోక్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, శాంత్ కుమార్, లాజర్, షబ్బీర్, భీమ్ కుమార్, నర్సిములు, అశోక్, రాంచెంద్రీ, నరేష్, నగేష్, ప్రకాష్, అంజి, బల్వంత్, ప్రవీణ్, ప్రభు కుమార్, ఏలీయా, రాంరెడ్డి, రియాజోద్దీన్, ఖదీర్ పాషా, సయ్యద్ బాబా, మౌలానా, సుదర్శన్, నాగయ్య, మల్లేష్, వెంకటేశం, నజీర్, దప్పు రాజు, ప్రేమ్, ప్రదీప్, సునీల్, చేద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కులగణన సర్వేలో మున్నూరు కాపులకు తీవ్ర నష్టం



ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య

**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే సక్రమంగా జరుగలేదని, సర్వే పూర్తిగా తప్పు తడకగా ఉందని, మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సిరిసిల్లలో జరిగిన ప్రజావాణిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ సర్వేలో ఉన్న మున్నూరు కాపుల జనాభా, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పెరగాల్సిందిపోగా తగ్గించి చూపడం చాలా అన్యాయమని, ఇలా తగ్గించి చూపడం వలన మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉద్యోగ పరంగా చాలా నష్టపోతామని కలెక్టర్‌కి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కావాలనే మా మున్నూరు కాపులను ఉద్దేశ్యపూర్వకంగా తగ్గించారని, మా మున్నూరు కాపు జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మళ్లీ పారదర్శకంగా రిసర్వే నిర్వహించాలని, ఆధార్ కార్డును అనుసంధానం చేస్తూ రీసర్వే నిర్వహించాలని కలెక్టర్‌కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మున్నూరు కాపుల సంఖ్యను సర్వేలో తగ్గించి చూపడం వలన మున్నూరు కాపులకు జరుగనున్న నష్టాన్ని వ్యతిరేకిస్తూ, మున్నూరు కాపులకు మద్దతుగా రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్, జిల్లా బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య, జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ అధ్యక్షులు గుజ్జేతార, రాష్ట్ర మున్నూరు కాపు యువత కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్, జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శికొట్టే మహేష్, జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు నాగుజ్జ శివరాం, జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు మారం కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేష్, బీసీ జిల్లా నేతలు ఎట్టము సాయికృష్ణ, ఎంద్రాల నాగరాజు, కైర పర్శరాం, గాజుల మనోహర్, కొడిమ్యాల వేణు, బత్తుల బుమేష్, దుమాల రవి, ఇప్పపుల రవి, సుక్కి శ్రీనివాస్, అన్నారపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తా



జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎంపీ ధర్మపురి అరవింద్

**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలి సారిగా నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ ను జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. సుభాష్ నగర్ లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు. ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరుస మరణాలు బాధాకర మన్నారు. అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటున్నానని ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఎంపీని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోహన్, సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్, ప్రసాద్ శ్రీనివాస్, దేవీదాస్, సుదర్శన్ ఆంజనేయులు, అహ్మద్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలంలో భారతీయ జనతా పార్టీ డొంకేశ్వర్ మండల అధ్యక్షులు మగ్గిడి చిన్నారెడ్డి అధ్యక్షతన సోమవారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్స్తో, బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో మల్కా కొమరయ్య లు అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని. వీరి గెలుపుకై ఈ డొంకేశ్వర్ మండలంలో ఉన్నటువంటి 400 ల ఓటర్లను కచ్చితంగా బిజెపి కార్యకర్తలు కలిసి వారు ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే వేసే విధంగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ఓటర్లకు ఈ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను తెలియజేసి బిజెపి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మారంపల్లి గంగాధర్, బిజెపి మాజీ అధ్యక్షులు సురేందర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాగర్, ఎంపీటీసీ మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముత్యం, ఉపాధ్యక్షులు సంతోష్, రాము, ఎంపీటీసీ మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్ సాంగ్ ఆవిష్కరణ

**చట్టం ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్టు కాలొనిలో గల ఒక ప్రైవేటు స్కూల్లో యూటూబర్, సింగర్, రచయిత సాయి కుమార్, ఫోక్ సాంగ్ ను ఈఆర్, ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి, నరేష్, రాస ఆనంద్, ప్రముఖ న్యాయవాది విప్లవ్ కిరణ్, బంగారం రాజు, ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు, బంజారా ఎలక్ట్రానిక్స్ యజమాని రజనీష్ కిరాడ్, కుంద రాంప్రసాద్, లెక్చరర్ కొండి రామచందర్, గోపి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## మొండి బకాయిల వసూలుకు రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్



**చట్టం రామగుండం :** ప్రత్యేకాధికారి, కమిషనర్ ఆదేశాల మేరకు మొండి బకాయిల వసూలుకు రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా వంద శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్ని సానిటేషన్ వాహనాలకు మైక్ లు బిగించి వాడ వాడ లా అనౌన్స్ మెంట్ చేస్తున్నారు. ఇప్పటికే బకాయదారులకు రెడ్ నోటీసులు జారీ చేశారు. టాప్ టెన్ బకాయదారులకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయగా ఏళ్ల తరబడి మొండిగా వున్న బకాయలు కొంత మేరకు వసూళ్లు కాగా మరి కొందరు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. పన్ను వసూళ్ల పురోగతిని కమిషనర్ నిత్యం సమీక్షిస్తున్నారు . రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, ఆర్ ఐ శంకర్ రావు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వార్డు అధికారులను , సహాయక సిబ్బందిని చైతన్య పరుస్తూ బకాయదారుల జాబితాలో ముందు వరసలో ఉన్న వారి వద్దకు స్వయంగా వెళ్ళి కలుస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి వార్డు అధికారి తన విధి నిర్వహణలో భాగంగా తమకు కేటాయించిన డివిజన్ లో ఉన్న పది మంది భారీ బకాయదారులను సంప్రదిస్తూ పన్ను చెల్లించేలా ప్రోత్సహించాలని కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వార్డు అధికారులకు రోజు వారీ లక్ష్యం విధించారు. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో ఆస్తి పన్నుచెల్లించే సౌలభ్యం పై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆన్ లైన్ లో ఆస్తి పన్ను వసూళ్లకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న హ్యాండ్ హెల్డ్ యంత్రాలకు తోడుగా మరో 15 ఆధునిక యంత్రాలను కొత్తగా తెప్పిస్తున్నారు. బిల్ కలెక్టర్ వద్ద, ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో, డిజిటల్ పద్ధతిలో, నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లో పన్ను మొత్తం చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జె.అరుణ శ్రీ కోరారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో వినూత్నంగా బీడీ కార్మికులు పుట్టినరోజు వేడుకలు జరుపుతూ మా బ్రతుకులు మారాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలంటూ ప్లాకార్డులు ప్రదర్శించారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర రైతులు, బీడీ కార్మికులు, ఉద్యోగులు, వృత్తి జాతుల ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ ఏ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో అన్నివిధాలా ప్రజల బ్రతుకులు బాగుండేవని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో ప్రజలందరికి ఇబ్బదులేనని అందువల్లే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ



**చట్టం నవీపేట్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా నవీపేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీ.నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, రోగులకు, బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణను సాధించిన ఉద్యమ నేతగా కేసీఆర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, జిల్లా నాయకులు తెందు పోశెట్టి, మాజీ ఎంపీపీ సూరిబాబు, యూత్ అధ్యక్షులు డాన్ సాయి, సీనియర్ నాయకులు అల్లం రమేష్, గైని సతీష్, ఉమర్, రాములు, మల్లేష్, శ్యామ్, స్వామి, కిషన్ రావు, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు




**చట్టం బీర్కూర్ :** బీర్కూరు మండల కేంద్రంలో కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ బాణాసంచ కాల్చి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడిన కేసీఆర్ పేరు చరిత్ర పుటలలో ఎల్లప్పుడు నిలిచి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ప్రశాంత్ యాదవ్, శివ యాదవ్, చిదరి బాలకృష్ణ, పిడుగు బస్వరాజ్, తాటిచెట్ల ప్రకాష్, పుష్ప రాజు తదితరులు ఉన్నారు.

## నాళేశ్వర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో సోమవారం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించడానికి అన్ని సదుపాయాలు ఉన్న మొబైల్ వ్యాన్ గ్రామానికి వచ్చి కంటి వైద్య నిపుణులు 80 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలను చేశారు. కంటి సమస్యలు ఉన్నవారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. 30 మందికికంటి సమస్యలు నిర్ధారణ అయిన వారికి మెరుగైన చికిత్స కొరకు బోధన్ లయన్స్ కమిటీ ఆసుపత్రికి సిఫారసు చేయడం జరిగిందని కంటి వైద్య శిబిరం నిర్వాహకులు హనుమంతరావు పేర్కొన్నారు. గ్రామానికి వచ్చి ఉచితంగా కంటి పరీక్షలను చేసిన బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారికి మరియు వైద్యులు, సిబ్బందికి నిర్వాహకులకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారు మేరుగైన వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బంది రాజు, పోశెట్టి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



**చట్టం బిచ్కుంద :** 2008 డీఎస్సీ అభ్యర్థుల కు పోస్టింగులు ఇవ్వాలని కోర్టు ఆదేశించడంతో ఎట్టాకేలకు విద్యాశాఖలో చలనం వచ్చి 2008 లో సెలెక్ట్ అయిన అభ్యర్థులని కామారెడ్డి జిల్లాలో పోస్టింగ్లు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా బిచ్కుంద మండలంలో మూడు పోస్టులు వచ్చాయని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శాంతాపూర్, పెద్దదడిగి, ఎల్లారంలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని ఆయన తెలిపారు. అభ్యర్థుల యొక్క సర్టిఫికెట్లని పరిశీలించడం జరిగింది. ఈరోజు అందరూ విధులలో చేరుతున్నారని అన్నారు.

## ఎంపీ అరవింద్ ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా ఇందూరు నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, బట్టికిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు

**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఏలేటి మనోజ్ రెడ్డి (బన్నీ) సోమవారం ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని, బోథ్ నియోజకవర్గని అన్ని విధాలుగా అభివృద్ధివైపు నడిపిస్తున్న ఆడే గజేందర్ నాయకత్వంలో చేరడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతామనితెలిపారు. అయనతో పాటు యువ నాయకుడు కిరణ్ కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాథోడ్ కమల్ సింగ్, కపిల్ దేవ్, రమేష్ యువ నాయకులు తొడశం శంకర్, యండి సద్దాం, లక్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించండి




**చట్టం ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శాస్త్రి నగర్ లో గల సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించాలని అన్నారు. గ్రాడ్యుయేట్స్ అంతా ఆలోచించి ఓటు వేయాలని మేధావులకి పిలుపునివ్వడం జరిగింది. ప్రధానంగా బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయటం, ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడం తప్ప మరొకటి లేదని అన్నారు. సామాన్య ప్రజలపై భారాలు వేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఒక్క ఉద్యోగం కల్పించలేదని, కార్మికులకి పని భారాన్ని పెంచుతూ పెట్టుబడిదారులకు లాభాలు తీసుకొచ్చే విధంగా చట్టాలను మారుస్తుందని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే సబ్సిడీలను తొలగించి బలిసినోళ్లకు దోచి పెడుతుందని అన్నారు. కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి కోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, అందుకే ఆ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని మేధావులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతడి ఎల్లయ్య, టీ భూమన్న, కుల్దీప్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా చదువుల తల్లి పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో సమీపాన పుణ్య నది గోదావరి నదిలో మహారాష్ట్రకు చెందిన ఓ యువకుడు గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరిస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయినట్లు స్థానికులు బాసర పోలీసులను చరవాణిలో తెలుపగా హుటాహుటిన బాసర ఎస్సై గణేష్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీశారు రచయితగల సాయంతో బాసర గోదావరి నది మొదటి ఘాట్ వద్ద విషాదం. చోటు చేసుకుంది గోదావరి నదిలో స్నానమాచరిస్తూ ప్రమాదవషాత్తు కాలుజారి ధర్మాబాద్ మండలం రత్నల్లి గ్రామానికి చెందిన పవార్ బాలాజీ మృతి.. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న ఎస్సై గణేష్. అనంతరం యువకుని శవాన్ని బంధువులకు పిలిపించి అప్పజెప్పినట్లు బాసర ఎస్సై గణేష్ తెలిపారు. అంతకుముందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఫిర్యాదిదారుల వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన సీపీ



**చట్టం రామగుండం కమిషనరేట్ :** రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. రామగుండం కమీషనరేట్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు



**చట్టం రామగుండం :** స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని సరఫరా చేయడానికై బ్లీచింగ్, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపడుతుండడంతో పాటు నియమిత కాల వ్యవధిలో ఉపరితల జలాశయాలను శుభ్రపరచాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ వివిధ డివిజన్ లను సందర్శించి నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు హెలిపాడ్ ట్యాంక్, కృష్ణా నగర్, మల్కాపూర్, జంఘాల పల్లి, న్యూ పోరట్ పల్లి ప్రాంతాలలో పర్యటించారు. మురుగు నీటి కాలువలను, సి ఎస్ ఆర్ నిధులతో నిర్మిస్తున్న సి సి రోడ్డు పనులను పరిశీలించారు. స్థానికులు వీధి దీపాwwల సమస్యలను దృష్టికి తీసుకురాగా వెలగని వీధి దీపాలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ముప్పది తొమ్మిదవ డివిజన్ ప్రగతి నగర్ సందర్శించారు. పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నందున ఇంధనం ఆదా చేయడానికి, నీటి వృధా ను అరికట్టడానికి పవర్ బోర్ స్థానంలో చేతి పంపు అమర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఇ ఇ రామన్, ఎ ఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు



**చట్టం, నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఏలేటి మనోజ్ రెడ్డి (బన్నీ) సోమవారంఆడే గజేందర్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని , బోథ్ నియోజకవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఆడే గజేందర్ న్యాయకత్వంలో చేరడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, వచ్చే ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. అయనతో పాటు యువ నాయకుడు కిరణ్ కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాథోడ్ కపిల్ దేవ్, రమేష్ యువ నాయకులు తొడశం శంకర్, లక్కాన్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజు బిఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు పూజా నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి రవి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పృథ్వి, బిఆర్ఎస్ కార్యకర్తలు మీరా శ్రావణ్, శ్రీకర్, గిరీష్, లతీఫ్, , బిఆర్ఎస్ యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల జోలికి వస్తే బెండు తీస్తా..!

### ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం సోపూర్ గ్రామం శక్తి నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఈ నెల 8వ తేదీ శనివారం రోజు కొంతమంది దుండగులు తీసుకెళ్లి కాలువలో పడేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిన్న ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. దైవ చింతన, ఆధ్యాత్మిక వెల్లివిరిసే జుక్కల్ నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. పోలీస్ అధికారులకు ఫోన్ చేసి జరిగిన దుర్ఘటనపై వేగంగా విచారణ జరపాలని,దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారి బెండు తీస్తానని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్ లో ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు వస్తేనే వెన్నులో వణుకు పుట్టేలా చేస్తామని హెచ్చరించారు.

## దొంగతనాలే ప్రవృత్తిగా చేసుకున్న ఇద్దరు దొంగలు అరెస్ట్



**చట్టం రామగుండం కమిషనరేట్ :** తాళాలు వేసి వున్నా ఇళ్ళను టార్గెట్ గా ఎంచుకొని రాత్రి సమయంలో తాళాలను పగలగొట్టి బంగారు, వెండి వస్తువులను దొంగలించుకు వెళ్ళే ఇద్దరు దొంగలను పట్టుకోవడం జరిగినది. పెద్దపల్లి బస్సు స్టాండ్ ఏరియాలో ఉండే ఎండీ గౌస్ పాషా, ఇతడు గతంలో బెల్లంపల్లి, మంచిర్యాల్ ఏరియాలో దొంగతనాలు చేసి, పట్టుబడి జైలు కి కూడా వెళ్ళినాడు. ప్రస్తుతం పెద్దపల్లి బస్ స్టాండ్ వద్ద హోటల్ నందు స్వీపర్ గా పని చేస్తున్నాడు. మేకల లాలూ ప్రసాద్ యాదవ్ యొక్క స్వస్థలం పెగడపల్లి గ్రామం, కల్వశ్రీరాంపూర్ మండలం, పెద్దపల్లి జిల్లా. అతని చిన్న తనంలోనే తండ్రి చనిపోయినాడు. అతను అక్క, అమ్మలతో కలసి గత (7) సంవత్సరాల నుండి పెద్దపల్లికి వచ్చి ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఎండీ గౌస్ పాషా, మేకల లాలూ ప్రసాద్ లు మంచి స్నేహితులు. వారు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలనే ప్రవృత్తిగా ఎంచుకున్నారు. వారు పగటి పూట పెద్దపల్లి పట్టణంలో గ్రామాలలో తిరుగుతూ తాళాలు వేసి వున్నా ఇండ్లను గుర్తిస్తూ రాత్రి సమయంలో అట్టి ఇంటి తాళాలను పగలకొట్టి ఇంటిలోగల బంగారు, వెండి ఆభరణాలను దొంగలించుకొని వాటితో జల్సాలు చేసేవారు. వారు అదేవిధంగా చీకురాయి గ్రామంలో రైల్వేకాలనీ ఏరియాలో రెండు దొంగతనాలకు పాల్పడినారు. పెద్దపల్లి సబ్ డివిజన్ నందు ప్రాపర్టీ కేసుల చేదన, నియంత్రణ కోసం పెద్దపల్లి ఏసీపీ, జి .కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో రెండు టీం లను ఏర్పాటు చేయగా, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి ఎండీ గౌస్ పాషా, మేకల లాలూ ప్రసాద్ యాదవ్ లను పట్టుకోవడం జరిగినది. రెండు కేసు లను చాకచక్యంగా టెక్నాలజీ ని ఉపయోగించుకుని చేదించిన సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్, నరేష్, ఎఎస్ఐ ఎం .తిరుపతి, పీసీ ఎం .రాజు, కె .ప్రభాకర్, డి .రమేష్ లను ఏసీపీ జి .కృష్ణ అభినందించడం జరిగింది.


## పి ఎం శ్రీ నిధులు పాఠశాలలో మౌలిక వస్తువులను అభివృద్ధి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు వెల్లడి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పిఎం శ్రీ ద్వారా కేటాయించిన నిధులను విద్యాసంస్థలలో మౌలిక వసతులను సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో పీఎంశ్రీ నిధుల వినియోగంపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాలలకు కేటాయించిన పిఎంశ్రీ నిధులు, ఇప్పటివరకు ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన వివరాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో పలు ప్రత్యేక దినోత్సవాలు నిర్వహణకు ఈ నిధులను వినియోగించుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచుటకు ఉపయోగపడు ప్రత్యేక పరికరాలు, ఉపకరణాలు, క్రీడా వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. ప్రత్యేక నిధులను పాఠశాలల్లో వసతుల నిర్వహణ, పచ్చదనం పెంపొందించుటకు ఖర్చు చేయాలన్నారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పరుచుకోవాలి అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అదేహసించారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పట్టణంతో కడెం ఖానాపూర్ దస్తురాబాద్ సోన్ సారంగాపూర్ దిల్వార్పూర్ నర్సాపూర్ కుంటాల కుబీర్ తానూర్ భైంసా ముధోల్ బాసర మండలాల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లోకేశ్వర్ మండలంలో రమాదేవి పడకంటి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్న అనంతరం బాసర మండల కేంద్రంలో శ్యామ్ ఆధ్వర్యంలో చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేరిట ప్రత్యేక పూజలు చేసి కుంకుమార్చన చేపట్టి అనంతరం టిఆర్ఎస్ కార్యకర్తలు ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ మిఠాయిలు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు గత పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేదని చెబుతూ రైతుబంధు కొందరికి మాత్రమే చెల్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏది కూడా సరిగ్గా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి కుల గణన సర్వే చేపట్టడం హర్షనీయం

### బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ



చట్టం ఆర్మూర్ : కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరో సారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం పట్ల బీసీ సెల్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు కుల గణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటి వారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలనీ, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ విజ్ఞప్తి చేశారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలను నిర్వహించారు. పూదరి సుధాకర్ గౌడ్ ప్యానల్ ఘనవిజయం సాధించిన సందర్భంగా సంఘ సభ్యులు వారికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పూదరి సుధాకర్ గౌడ్, ప్యానల్ లోని సభ్యులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పెనుగందుల శ్రీనివాస్ గౌడ్, గుండవేణి ప్రణయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టి పర్తి రాజేందర్ గౌడ్, బాకూరి రమేష్ గౌడ్, మహిళా సభ్యులు చర్లపల్లి సత్తమ్మ, అంగ లక్ష్మి, వీరి పదవికాలం ఐదు సంవత్సరాలు అని సంఘ సభ్యులు తెలిపారు.

## సుమారు పది లక్షల విలువైన నకిలీ విత్తనాలను పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్, టాస్క్ ఫోర్స్ టీమ్, పెద్దేముల్ పోలీస్ అధికారులు మరియు పెద్దేముల్ వ్యవసాయాధికారి పి.పవన్ ప్రీతం లు పెద్దేముల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా అతనితో పాటుగా ఉన్న సంచులను పరిశీలించగ వాటిలో ఎలాంటి లేబుల్స్ కాని లాట్ నెంబర్ గాని, బ్యాచ్ నెంబర్స్ గాని , తయారుచేసిన తేది గాని, గడువు తేది గాని ఎలాంటి సమాచారం లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి మరియు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పత్తి విత్తనాలు ఉన్నాయి ఇట్టి విత్తనాలను వ్యవసాయాధికారి పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలు అని తెలిపినారు. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగ అతని పేరు ఉప్పలపాటి వసంత్ రావు R/o కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం అయితే అతను గత 15 సంరత్సరాల నుండి గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా యాద్గీర్ జిల్లా , కర్ణాటక లో నివాసం ఉంటున్నాడు అని తెలిపినాడు ఇట్టి సంచులలోని నకిలీ విత్తనాలను గుర్మిట్కల్ నుండి తీసుకొని వచ్చి రైతులకు అమ్మడానికి పెద్దేముల్ వచ్చానని తెలపడం జరిగింది. పంటల కాలం లో అంటే జూన్ నెలలో ఈ నకిలీ పత్తి విత్తనాలు తెచ్చే అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుంది అని,అందుకే ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ఎక్కువ లాభాల గురించి ముందుగానే ఇట్టి నకిలీ పత్తి విత్తనాలను తీసుకొని వచ్చి అమాయక రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతు మోసపూరితంగా లాభాలు ఆర్జిస్తాము తెలియజేయడం జరిగింది. మొత్తం 4 నాలుగు సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన , 150 కేజిల నకిలీ పత్తి విత్తనాలు పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు పెద్దేముల్ పోలీస్ అధికారులు నిందితుని ప్రస్తుత నివాసం అయిన గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం వెళ్ళి సోదాలు నిర్వహించగా అక్కడ సుమారు 7,20,000 లక్షల రూపాయల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతని దగ్గర ఎలాంటి ప్రభుత్వ పత్రాలు కూడా లేవు. ఇట్టి వ్యక్తి పైన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తుండగా ఇతనిపైన గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని, ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు గాని డైల్ 100 కు గాని సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
18.02.2025


# బంజారా సమాజానికి సద్గురువు సంత్ సేవాలాల్ మహారాజ్..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ...**



**చట్టం మెదక్:** శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, మహాభోగ్ భండారో కార్యక్రమం సోమవారం ఉదయం మెదక్ పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గోని బంజారా సంప్రదా యాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతి నిర్వహణకు గతంలో కంటే అత్యధిక నిధులు కేటాయించడం. సేవా లాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం సమాజ హితం కోసం ఆదర్శవంతమైన జీవితం గడిపిన సంత్ సేవాలాల్ మహారాజ్ వారి సేవలను కొనియాడారు. బంజారా సాంస్కృతి సాంప్రదాయాల నృత్యాలు అలరించాయని బంజారా సంస్కృతి సాంప్రదాయాలు పదికాలాలపాటు పదిలంగా ఉంచుకోవాలని, బంజారా జాతికి చెందిన ఎంతోమంది ఉద్యోగులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారంటే దీని వెనుక వారి కృషి పట్టుదల ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్సీ డివో శశికళ సంబంధిత బంజారా గిరిజన సంఘం నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**భారీగా పాల్గొన్న యువకులు, రైతులు, వికలాంగులు**

**చట్టం నేరడిగొండ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ మండలంలోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే నిర్వహించిన రక్తదాన శిబిరానికి కేసీఆర్ మీద అభిమానంతో రక్తదానం చేయడానికి నాయకులు, వికలాంగులు, అభిమానులు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చారు. రక్తదానం చేస్తూ ప్రతీ ఒక్కరు కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చిందని నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుండి 700 మందికి పైగా రక్తదానం చేశారని అన్నారు.

# పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి పత్రం



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో గోపాల్ కు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల పోరం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరు కాలేదని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనలో కష్టంగా మారిందని గత ఆగస్టు నుండి ఐ ఎఫ్ ఎం ఎస్ నిధులు రావడం ఆగిపోయాయని అప్పటినుండి గ్రామంలో పారిశుద్ధ్యం గాని, వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో గాని, ట్రాక్టర్లకు డీజిల్ అవసరమైనచో అప్పు తెచ్చిన వారికి ఐ ఎఫ్ ఎం ఎస్ నిధుల చెక్కులు వారికి ఇచ్చినచో అవి చెల్లుబాటు కాకపోవడంతో గ్రామాలలో పారిశుద్ధ్యము అభివృద్ధి లాంటి మౌలిక సదుపాయాలు కల్పనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులు విడుదల చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు రమేష్, సంజు, రాజు మోహన్, పద్మావతి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలకు అందించే భోజనం నాణ్యతకు రాజీ పడేది లేదు

- **ఇప్పుడు అందుతున్న భోజనము చాలా నాణ్యతగా ఉంది**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ...**



**చట్టం మెదక్ :** సోమవారం జిల్లా కేంద్రంలోని పిల్లికొటాల్లో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. పేడియాట్రిక్ వార్డు, ఐ సి వార్డు, గైనిక్ ఆపరేషన్ వార్డులను సందర్శించారు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లను నాణ్యమైన భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు రోగులు నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తున్నారని కలెక్టర్ కు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం క్యాంటీన్లో ఆహారపార్థాలను నాణ్యతను పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని చెప్పారు. అనంతరం రోగులకు ఏ ఆహారము వడ్డింస్తునారో అదే ఆహారము వడ్డించమని చెప్పి ఉన్నత వైద్యులతో కలసి భోజనము చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శివ దయాల్, ఆర్ఎంఓ షర్మిల, ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, గైనిక్ హెచ్ ఓ డి లు సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ వాహన తనిఖీలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీం పట్నం మండల కేంద్రం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ముక్కెర శ్రీకాంత్ అనే వ్యక్తి యొక్క రాయల్ ఎన్ఫిల్డ్ ద్విచక్ర వాహనానికి శబ్దం ఎక్కువగా వచ్చుటకు అదనంగా సైలెన్సర్ పెట్టడం వలన ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినందుకుగాను అతని వాహనం యొక్క సైలెన్సర్ తీపించడం జరిగింది. ఇక మీదట ఎవరైనా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది, ప్రతిఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ వాహనదారులకు చెప్పారు. ఈ తనిఖీ లో ఏఎస్సై ఆంజనేయులు, కానిస్టేబుల్ సాదునాయక్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# బాధితుల సమస్యలు విచారణ చేపట్టాలి

- **ప్రజావాణిలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల**
- **నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. డాక్టర్ జానకి షర్మిల సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన "ప్రజావాణి "కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదు దారులు నిర్మల్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదులు అందజేయడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 వినతి పత్రాలను స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా భార్యాభర్తల సంబంధిత ఫిర్యాదులు (1), భూ వివాదాలు(5), కుటుంబ కలహాలు (1) మొదలైన వివిధ అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ అందిన వినతి పత్రాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రజలకు శాంతి భద్రతలకు సంబంధించి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

# ద్విచక్ర వాహనంపై కుంభమేళా ప్రయాణం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన చతుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో ఎన్ఎంఆర్ గా విధులు నిర్వహిస్తున్న బబ్లు వీరాజీ అని ఇద్దరు యువకులు ఉత్తర ప్రదేశ్ లో జరుగుతున్న ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో స్నానాలు ఆచరించడానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు అంతకుముందు చదువుతల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా వేద పండితులు వేదమంత్రాలు మధ్య వీరికి ఆశీర్వచనం అందించి సుఖంగా వెళ్లి సుఖంగా రావాలని కోరుతూ పేద పండితులు తమ దివ్య ఆశీస్సులను అందించారు. దీనితో వారి యొక్క ప్రయాణం మంచిగా సాగాలని కోరుతూ గ్రామస్తులు అభినందించారు. 1000 కిలోమీటర్లు ఉన్న మహా కుంభమేళా దూర ప్రాంతమైన తమరాన్ని చాటి ద్విచక్ర వాహనంపై వెళ్లడం చాలా సంతోషకరమైన విషయమని గ్రామస్తులు ఇద్దరిని అభినందిస్తున్నారు. కమీషనర్ తెలియజేశారు.

# ఉచిత మోగా ఆరోగ్యం వైద్య శిబిరం



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ లోని నీలం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. సోమవారం స్థానిక ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని వైద్యులు, నిర్వాహకులు ఆవిష్కరించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, దాదాపుగా ఈ శిబిరంలో ఆరోగ్యానికి సంబంధించిన అనుభవస్తులు అయినటువంటి డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఈ ఉచిత మోగా వైద్య క్యాంపు 20 న ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహాశివరాత్రి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం ఆర్మూర్ :** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో సోమవారం రోజు శ్రీ రాజరాజేశ్వర మందిరం వద్ద మహాశివరాత్రి జాతర పోస్టర్ను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు మేడిపల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ జన్నపల్లి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శివ లింగం గౌడ్, మాజీ సొసైటీ డైరెక్టర్, ఈ సంవత్సరం అన్నప్రసాద దాత సారంగి శాంతి కుమార్, మాజీ ఉప సర్పంచ్ అగల్దివిటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే మహా శివరాత్రి జాతర ఉత్సవాలు, ఈ సంవత్సరం కూడా గ్రామ అభివృద్ధి కమిటీ, సాయిబాబా ఆలయ కమిటీ, శివ భక్తులు, యువకులు, అలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు విరాళాలు ఇచ్చే దాతల సహకారంతో మహాశివరాత్రి జాతర ఉత్సవాలను నిర్వహిస్తాం అన్నారు. ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

# గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గామ ఫౌండేషన్ CEO దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ గోట్ల సూర్య రష్మీ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గోరింటాల గ్రామం గామ ఫౌండేషన్ లో సభ్యత్వం తీసుకున్న 10 కుటుంబాలకు సోమవారం రోజున ఆహార భద్రతలో భాగంగా మొదటి విడత నిత్యావసర వస్తువులు అందించారు. ఇట్టి కార్యక్రమంలోMCO నాగరాణి, MCO శ్రీలత, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 'భరోసా' కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

- **మహిళలకు అండగా భరోసా కేంద్రాలు**
- **తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**
- **పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**



**చట్టం రామగుండం కమిషనరేట్ :** లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించే వరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సిసిసి నస్పూర్ పాత పోలీస్ స్టేషన్ భవనంలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మంచిర్యాల జోన్ లో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నమన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనపుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహద పడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ హైమ, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# 11 కెవి బ్రేకర్లను ప్రారంభించిన ఎస్ ఈ అరవింద్



**చట్టం, నవీపేట్ :** నాలేశ్వర్, నిజాంపూర్ గ్రామాలలో17 లక్షల వ్యాయామంతో నూతనంగా నిర్మించిన రెండు అదనపు 11 కెవి బ్రేకర్లను నిజామాబాద్ సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్ అరవింద్ సోమవారం ప్రారంభించారు. 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11కె.వి జల్లేపల్లి నుండి కమలాపూర్ కలుపుతూనిర్మించిన లైనులను వాటి యొక్క రెండు బ్రేకర్లను ప్రారంభించిన నిజాంబాద్ సూపర్డెంట్ ఇంజనీర్ అరవింద్ ను డి శ్రీనివాసరావును నాళేశ్వర్, నిజాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వివాహ వేడుకలో ముధోల్ ఎమ్మెల్యే హాజరు



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ నియోజకవర్గం లోని భైంసా కుబీర్ తానూర్ లోకేశ్వరం బాసర మండల కేంద్రాలలో జరిగిన వివాహ వేడుకల్లో భాగంగా బాసర శ్రీ సరస్వతి కళ్యాణమండపంలో జరిగిన వివాహ వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వచనం అందించారు అంతకుముందు అక్షంతలు వేసి తమ దివ్య ఆశీస్సులను అందించగా నూతన దంపతులు 100 సంవత్సరాలు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యలతో ఉండాలని కోరుతూ వారు తమ దివ్య ఆశీస్సులు అందించారు వీరి వెంట మాజీ సర్పంచ్ మధు పటేల్, భోజరాం పటేల్, వధూవరుల తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు తదితరులున్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**చట్టం, ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలంలో భారతీయ జనతా పార్టీ డొంకేశ్వర్ మండల అధ్యక్షులు మగ్గిడి చిన్నారెడ్డి అధ్యక్షతన సోమవారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్సో, బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో మల్కా కొమరయ్య లు అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని. వీరి గెలుపుకై ఈ డొంకేశ్వర్ మండలంలో ఉన్నటువంటి 400 ల ఓటర్లను కచ్చితంగా బిజెపి కార్యకర్తలు కలిసి వారు ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే వేసే విధంగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ఓటర్లకు ఈ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను తెలియజేసి బిజెపి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మారంపల్లి గంగాధర్, బిజెపి మాజీ అధ్యక్షులు సురేందర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాగర్, ఎంపీటీసీ మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముత్యం, ఉపాధ్యక్షులు సంతోష్, రాము, ఎంపీటీసీ మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం కొల్చారం :** తెలంగాణ జాతిపిత చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ జిల్లా కొల్చారం మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 నుండి పోరాటం చేసి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని తెలంగాణ ప్రజలు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దివాలా తీసిన ప్రభుత్వముగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్, నాయకులు కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, చిన్న రాములు, గ్యాస్ కృష్ణ.చెన్నయ్య, ఎండుగుల కృష్ణ, దుర్గాప్రసాద్ గౌడ్, కొమ్ముల యాద గౌడ్, సాయి ని సిద్ధిరాములు, గోదావరి, వేమారెడ్డి, వినోద్ నాయక్, సోమ నర్సింలు, పాండ్ర వెంకటేశం, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ వివాహ వేడుకలో బోస్లే మోహన్ రావు పటేల్



**చట్టం, ముధోల్ :** ముధోల్ నియోజకవర్గం లోని తానురు భైంసా కుబీర్ బాసర మండల లో ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్రావు పటేల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అంతకుముందు వధూవరులను అక్షంతలు వేసి నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అష్టైశ్వర్యాలు, ఆయురోగ్యాలతో కలకాలం దాంపత్య బంధం కొనసాగాలని కోరుతూ తమ దివ్యమైన ఆశీస్సులను అందించారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనాన్ని చేసి దీనితో మోహన్ రావు పటేల్ కు పూలమాల శాలువాతో సత్కరించి అభినందించారు. వీరి వెంట పలువురు బంధువులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కుంభమేళాకు బయలుదేరిన బాసర గ్రామస్తులు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రానికి చెందిన కొందరు గ్రామస్థులు ఉత్తర ప్రదేశ్ లో జరుగుతున్న మహా కుంభమేళకు బయలుదేరారు. ఆధ్యాత్మికత. సనాతన ధర్మం, హిందూ మత పరిరక్షణ కొరకు తీర్థయాత్రలు చేస్తున్నారు నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర గ్రామానికి చెందిన భక్తులు. మహాకుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా 50 కోట్ల మంది వచ్చి ప్రయాగ్ రాజ్ లోని కుంభమేళలో పుణ్యస్నానాలు చేశారు. ఈ నెల 26 వరకు జరిగే ఈ మహా యజ్ఞం దేశ ,విదేశాల నుంచి భక్తులు వస్తుండటంతో త్రివేణీ సంగమం భక్తులతో పోటెత్తుతోంది. 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళాలో ఒకసారి స్నానం చేసి జీవితాన్ని చరితార్థం చేసుకోవాలని ప్రతి హిందువు భావిస్తాడు. త్రివేణి సంగమంలో స్నానం చేయడం ద్వారా పాపాలు తొలగి దేహ త్యాగానంతరం మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వసిస్తారు. 45 రోజుల పాటు జరిగే ఈ వేడుకలో నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం అనంతరం మినీ బస్సులో 19 మందితో కలసి గ్రామానికి చెందిన భక్తులు ప్రయాగ్ రాజ్, కాశి, అయోధ్య తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు.

## చింతకుంట గ్రామంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త పదేళ్ల పాలనలో ఒక స్వర్ణ యుగం ప్రతి పథకం దేశానికి ఆదర్శం రూపకల్పనలో విన్నుతం ఆచరణలో ఆదిత్యం అమలులో విప్లాత్మకం రాష్ట్ర ప్రజలను జాగృతం చేసిన జననేత దశాబ్దల స్వరాష్ట్ర కలను సహకారం చేసిన జాతిపిత బిఆర్ఎస్ అధినేత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ బాణాసంచి కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రాణ త్యాగానికి సైతం లెక్కచేయకుండా కేసీఆర్ పేరు చరిత్ర లో నిలిచి ఉంటుంది అని తెలియచేసారు కెసిఆర్ చేసిన అబ్రిరుద్ధి పనులే మళ్ళీ గెలిపిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అభిమానులు మాజీ వార్డ్ సభ్యులు ఎండీ అబ్దుల్ కరీం, మాజీ వార్డ్ సభ్యులు సత్యనారాయణ, గొల్ల అరుణ్ యాదవ్, sk షాకీర్, షేక్ ఖయుమ్, ప్రభాకర్, గొల్ల కిరణ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తాన్ని అందజేసిన సాయి..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (38) బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో నిజామాబాద్ రక్తదాతల సమూహ నిర్వాహకులు తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న సాయి వెంటనే స్పందించి బి పాజిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు కావలసిన వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడమే కాకుండా,తన వంతు బాధ్యతగా సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేస్తున్న సాయి కి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**
- **పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం**
- **రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**చట్టం రామగుండం :** గోదావరిఖని కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.....ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నను జయప్రదం చేయండి**
- **ఈ నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ**



**చట్టం రామగుండం :** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారంలో భాగంగా సింగరేణి ఆర్జి .1.డివిజన్ 1 ఇంక్లైన్ గని వద్ద సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు ఈదునూరి రామకృష్ణ లు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు, 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల కు సొంత ఇంటి పథకం అలాగే 20 లక్షల వడ్డీ లేని రుణం, సింగరేణి పరిరక్షణ, కొత్త భూగర్భ గనులు, కోల్ బ్లాకులు సింగరేణికి ఇవ్వాలని, వన్ టైం సెటిల్మెంట్ క్రింద మానవత దృక్పథంతో డిపెండెంట్ కార్మికుల మారు పేర్లను సవరించి వెంటనే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, సర్ఫేస్ లో ఖాళీలను పూర్తి చేయాలని,సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహా ధర్నా లో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు జి మల్లేశం, ఎస్ ప్రసాద్,శ్రీకాంత్, శేఖర్, రవికుమార్ తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు వెల్లడి**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షల్లో మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.సి పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులకు, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య, పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను పాఠశాలల వారిగా కలెక్టర్ ఆయా ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన పురస్కరించుకొని సోమవారం శంషాబాద్ పట్టణ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కేసిఆర్ ప్రభుత్వ హాయంలో రైతులు అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటే వారనీ ఇప్పుడు అందరూ బాధపడుతున్నారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు మళ్లీ కేసిఆర్ ప్రభుత్వ మే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సయ్యద్ గౌస్ బాషా, సత్యనారాయణ గౌడ్, దీప మల్లేష్, రాజేందర్,హనుమంతు, వెంకట్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, గుంటి చరణ్, రాజు, పరంధాములు, రమేష్ గౌడ్, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్, లక్ష్మణ్ నాయక్, గిరి గౌడ్, క్రాంతి, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు ఓటు వేయండి



**చట్టం, భైంసా :** పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకలకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా సూచించారు. నిరుద్యోగ, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలు ఉంటే ప్రభుత్వం మెడలు వంచవచ్చాన్నారు. విద్య రంగంపై రాష్ట్రంలో విద్యార్థుల పట్ల అనేక సమస్యలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మంచి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిస్తే వారు చట్టసభలో తమ గొంతును వినిపిస్తారని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పోచారం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల కోటగిరి మండలం ఎక్లాస్ పూర్ గ్రామస్తులు సంగీత ఈర్వంత్ రావు పాటిల్ కుమారుడు సూరజ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు సూరజ్ సంజన లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, కోటగిరి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20న చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ



**చట్టం న్యూస్ ధర్పల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గత 14 నెలలో, కావస్తున్న నెరవేర్చకపోవడంతో ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల వి. బాలయ్య తెలిపారు .సోమవారం వాటికి సంబంధించిన గోడ ప్రతులను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అమలు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని వారు విమర్శించారు. ఆరు వాగ్దానాలు 420 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
18.02.2025


# కాకతీయ విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయులకు అవగాహన

## స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి




**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** కాకతీయ విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయులకు సాధారణ అకాడమిక్ విద్యతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ని విద్యార్థులకు అందించాలని, తాము అహర్నిశలు ఆధునిక సమాజానికి కావలసినటువంటి విద్యను అభ్యసిస్తూ, విద్యార్థులను భవిష్యత్ దిశగా శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రేమతో పెంచుతూనే విద్య నేర్పే గురువుల ఎడల భక్తి భావంతో మెలగాలని, అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల ఎడల అకుంఠిత భావంతో విద్యను అందించాలని, విద్యార్థులు కూడా పూర్తి శ్రద్ధతో విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ మార్చి నెలలో వచ్చే టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తి నిబద్ధత జరగాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి గారిని కోరారు. ఇప్పుడు వచ్చేది ఎగ్జామ్ టైం కాబట్టి విద్యార్థులందరూ పూర్తిగా శిక్షణ పొంది మాత్రమే ఎగ్జామ్స్ రాయాలని ఎవరు కాపీలపై ఆధార పడవద్దని రజనీకాంత్ సూచించారు. సాధారణ విద్యతో పాటు నైపుణ్య విద్యను కూడా నేర్చుకోవాలని, తల్లిదండ్రులకు చేదోడు బాదోడుగా ఉండడానికి నైపుణ్య విద్య ఎంతో తోడ్పడుతుందని రజనీకాంత్ సూచించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రజనీకాంత్ కి అధ్యాపకులకు ఉపాధ్యాయులకు సూచన చేస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవాలని, అలాగే నైపుణ్య విద్య అందించడానికి అహర్నిశలు తోడ్పడాలని ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ క్లాసులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజనీకాంత్ మరియు ప్రిన్సిపాల్ MD ఫరీదుద్దీన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్న్ హన్దాన్, నూడా చైర్మన్ కేశ వేణు, అగ్రికల్చర్ బోర్డ్ మెంబర్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరాల రత్నాకర్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, కాకతీయ అధ్యాపక, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికృత చేష్టలకు పాల్పడిన గురువు



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని విద్య బుద్ధులు నేర్పించాల్సిన గురువే వికృత చేష్టాలు చేస్తూ విద్యార్థిని పక్కదోవ పట్టించి చివరికి ఫోక్స్ కేసు నమోదు అయింది. స్థానిక ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గాంధారి మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఓ సబ్జెక్టు టీచరుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అదే పాఠశాలలో చదువుకునే ఒక విద్యార్థినిపై అసభ్యకరంగా మాట్లాడుతూ అసభ్యకరమైన చేష్టలు చేస్తూ ఉండడమే కాక సబ్జెక్టుకు సంబంధించిన విషయాలు తెలుపుతానని ఫోన్ నెంబర్ ఇవ్వమని అన్నాడు. అయితే విద్యార్థిని భయపడి ఇంట్లోనే తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ తీసుకొని వాట్సాప్ లో చాటింగ్ చేయడం జరిగింది. దీంతో తల్లిదండ్రులు తరచూ ఫోన్లు రావడం చాటింగ్లు చేయడం అనుమానం వచ్చి ట్రూ కాలర్లో చెక్ చేయగా ఫలానా వ్యక్తి నిర్ధారణ కావడంతో విద్యార్థిని గట్టిగా ఎవరితో చాటింగ్ చేస్తున్నానని అడిగి అటుపై తల్లిదండ్రులు వాట్సాప్ మెసేజ్లు చూసి పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేయడం జరిగిందని అంతేకాకుండా ఫోక్స్ కేసు నమోదు చేశామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలి

- కేసీఆర్ పుట్టినరోజు కేసీఆర్ పేరున ప్రత్యేక పూజలు
- పీఠాధిపతులకు సన్మానం
- వైదిక విద్యార్థుల పుస్తకాల పంపిణీ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 71 వ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తక్షేత్రంలో జహీరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ సుభద్రమ్మ ట్రస్ట్ అధ్యక్షులు నామ స్రవంతి రవికిరణ్ ఆధ్వర్యంలో కెసిఆర్ గోత్రనామాలతో సోమవారం జ్యోతిర్లింగాలకు, దత్తాత్రేయ స్వామి వారికి, రేణుక మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 1008 అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లకు వస్త్రాలు సమర్పించి సన్మానించారు. 100 మంది వైదిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పీఠాధిపతులు వైదిక పాఠశాల విద్యార్థులు, ఆశీర్వదించారు.

## ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి తరలిరండి



**చట్టం, ముధోల్ :** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అతి తక్కువ ధరకే ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల సమస్యల పరిష్కారానికి ఆర్ఎంపి సోదరులందరూ మంగళవారం హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన వేరే కల సమావేశంలో వారు మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సభతోనైనా స్పందించి ఆర్ఎంపీలకు శిక్షణ అందించి గుర్తింపు నిచ్చే విధంగా చర్యలు చేపట్టే అవకాశం ఉన్న దృశ్య గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆర్ఎంపి తరలి రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, హైదరాబాదులోని ఇందిరా పార్కులో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉద్యమ సారధి ఎమ్మెల్సీ కోదండరాం, జనవిజ్ఞాన వేదిక నాయకులు రమేష్, డాక్టర్ వి బ్రహ్మారెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డితో పాటు, ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ల రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు.

## ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

### జిల్లా ఎస్పీ. డి ఉదయ్ కుమార్ రెడ్డి



**చట్టం మెదక్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియామకమైన పోలీస్ సిబ్బంది యొక్క రెండవ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీదేవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల లో పోలీస్ డిపార్ట్మెంట్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని అని అన్నారు. ప్రతి ఒక్కరూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పగటి సమయంలో మరియు రాత్రి సమయంలో జరిగిన దొంగతనాల్లో పోయిన డబ్బు కంటే కూడా ఆన్లైన్ మోసాల వలన పోగొట్టుకున్న డబ్బే ఎక్కువ అని ఈ సందర్భంగా తెలియజేశారు. పాత నేరస్తులపైన నిఘా పెట్టి ఉండవలెనని సూచించారు. ప్రతి ఒక్కరూ సరైన సాక్షాలను పొందుపరిచి కనెక్షన్ పర్సంటేజ్ ను పెంచాలని సూచించారు. ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్ అండ్ డిటెక్షన్ ఆఫ్ క్రైమ్ గురించి నూతన సిబ్బందికి కీలక సూచనలు చేశారు.

## 10వ వార్షికోత్సవంలో పోచారం

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా వర్ని మండల పరిధిలోని సేవాలాల్ తాండలో వార్షికోత్సవం మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, వర్ని మండల పరిధిలోని సేవాలాల్ తండాలోనీ శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ మందిర 10 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీర్కూరు మండలం బరంగ్ ఏడిగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమేశ్వర ఆలయంలో విగ్రహ పున: ప్రతిష్టాపన మరియు ధ్వజ స్తంభ కాలిషాస్థాపనమహోత్సవం మరియు శివనామ సప్తహా 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి అధ్యక్షులు బధ్యనాయక్ ఆలయ కమిటీ చైర్మన్ పిర్యానాయక్ బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల ప్రజాప్రతినిధులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు






## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చట్టం న్యూస్ మోస్రా** నిజామాబాద్ జిల్లా,మోస్రా మండల కేంద్రంలో సోమవారం మోస్రా ఆర్టీసీ బస్టాండ్లో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దినాన్ని మండల కేంద్రం లో నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకుడు పసుల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ లాంటి నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరున్న నాయకుడని కేసీఆర్ జన్మదిన జరుపుకోవడం మండల నాయకులకు హర్షాన్ని వ్యక్తం చేశారు .ఈ జన్మ దిన కార్యక్రమంలో పసుల ప్రశాంత్, కొత్తిమిర్కర్ విజయ్,మద్దెల రాములు, షేక్ అలీమ్,ఆరేపల్లి సాయ గౌడ్, గొల్ల ప్రశాంత్, కొండేపు గణేష్,ఎండి హర్షిత్, గొల్ల నరేందర్, ఎస్ కె, అబ్బాస్, సాకలి నారాయణ, ఎండి మథిన్, గొల్ల లక్ష్మణ్, షేక్ ఆరిఫ్, చే నెంబర్ తండా నినావత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కుటుంబ సర్వే నమోదు చేసుకోవచ్చు




**చట్టం, బాసర**నిర్మల్ జిల్లాజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని 10 గ్రామాలలో ఉన్న ప్రజలు ఇటీవల కుటుంబ సర్వే నిర్వహించగా వాటిలో తప్పులు ఒప్పులు ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం ఇచ్చినందుకు దాన్ని నివృత్తి చేసుకొని మరోసారి సర్వే చేసుకోవడానికి అవకాశం కల్పించిందని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేశామని ఎంపీడీవో. అశోక్ కుమార్ సోమవారం వారు పేర్కొన్నారు కుటుంబ సామాజిక కుల సర్వేలో మండలంలోని గ్రామ ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 16 తేదీ నుండి 28 వ తేదీ వరకు మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ప్రజలు సర్వేలో నమోదు కాని వారు, సద్వినియోగపరచుకోగలరని ఎంపీడీవో. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో వారు తెలిపారు.

## మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** పట్టణ ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో... మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ వారి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హోమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు, అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, సా॥ 505 ని॥లకు అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్య స్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహా మంత్ర పుష్పము, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా, పెద్ది రాజేందర్ గుప్తా, పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవికుమార్ గుప్తా, పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తన భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**చట్టం, నిజామాబాద్:** తమ భూమిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రమేష్, గజ్జల గంగమణిలు తమ ఆవేదనను వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ శివారులో 1292సర్వేనెంబర్ లో గల తమ 11 గుంటల భూమిని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని వారు ఆరోపించారు. భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కంచె వేసుకున్నారని, దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని, ఎక్కడికి వెళ్లినా నన్నెవరూ ఏం చేయలేరని అన్నారు. తమకు అతని నుండి ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు ఇకనైనాచొరవ తీసుకొని శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఆర్జీ1 ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం

**చట్టం రామగుండం కమిషనరేట్ :** సింగరేణి సేవా సమితి ఆర్జీ1 ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ద్వారా ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ.19.02.2025 బుధవారం రోజున ఉదయం 10.00 గం.ల నుండి సా: 6.00 గం.ల వరకు నిర్వహించుచున్నారు. ఇట్టి ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నందు డా: విశ్వనాధ మహర్శి, ఆయుర్వేద స్పెషలిస్టు ప్రత్యేకించి ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని వివిధ వ్యాధులకు ఆనారోగ్య సమస్యలకు చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈవైద్య శిభిరము నిర్వహింస్తున్నారు. వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితము. మందులకు నామ మాత్రము వెల తీసుకొనబడును. వివరములకు డా: విశ్వనాధ మహర్శి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 98495 74706 సంప్రదించగలరు. ఇట్టి అవకాశమును సింగరేణి ఉద్యోగస్తులు వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కారు బైక్ ఢీ ఒకరు మృతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని స్థానిక రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వ విద్యాలయం త్రిబుల్ ఐటీ వద్ద హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై ఓ యువకుడు ఇంటికి వెళ్లె క్రమంలో త్రిబుల్ ఐటీ వద్ద వేగంగా వస్తున్న కారును ఢీకొనడంతో యువకుడు అక్కడక్కడ మృతి చెందాడు బాసర పోలీసుల వివరాల ప్రకారం మహారాష్ట్ర నాందేడ్ జిల్లా బోకర్ తాలూకా జాకపూర్ గ్రామానికి చెందిన సుభాష్ దంపతులకు కుమారుడు రాథోడ్ బల్వాన్ (19) కారు వేగంతో బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనోడు తీవ్ర గాయాల అక్కడక్కడ మృతి చెందాడు నిజామాబాద్ బైంసా ప్రధాన జాతీయ రహదారిపై టీఎస్ 07xy 0037 గల కారు mh26cn3521 ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో వాహన చోదకుడు అక్కడక్కడే మృతి చెందాడు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానికుల సమాచారం మేరకు బాసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు బంధువులకు శవాన్ని అప్పగించి క్షుణ్ణంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు బాసర ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధ్యాయునిగా మారిన జిల్లా కలెక్టర్

**చట్టం రాజంపేట :** మండలంలో పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కణబరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రాజంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. సోమవారం పదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులు చదువుతున్న తీరును ఆరా తీసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తర్ణత సాధించాలని, శ్రద్ధ పెట్టి చదవాలని అన్నారు. టీచర్ చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టీ చదివించాలని చెప్పారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత టీచర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం వంద శాతం సాధించేలా విద్యార్థులను తయారు చేయాలనీ సూచించారు. మాథ్స్ టీచరుగా కలెక్టర్ బోర్డుపై స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి టీచర్లు కృషి చేస్తున్నారని హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు నిట్యుస్తకాలు, పెన్నులను కలెక్టర్ అందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మండల విద్యా శాఖాధికారి పూర్ణచందర్, తహసీల్దార్ అనీల్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘువీర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



@ChattamTV
మంగళవారం
18.02.2025

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## సూసైడ్ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**చట్టం, రాజంపేట :** రాజంపేట మండలంలోని తల మద్ల గ్రామానికి చెందిన కోదండమ్ సాయికుమార్ వయసు 18 అనే వ్యక్తి మొన్న రాత్రి గడ్డి మందు తాగి నందున ఈరోజు అశ్విని హాస్పిటల్ యందు చికిత్స పొందుతూ మరణించినాడు ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వాసు పత్రికి తరలించి పోస్టుమార్టం చేయించి దర్యాప్తు చేపట్టనైనది. మృతుడు తూప్రాన్ యందు ఐటిఐ చదు వుతున్నట్లు సమాచారం మరణ కారణాలు దర్యాప్తు చేసిన పేమట తెలుపుతాము అని ఎస్సై పుష్పరాజ్ తెలియజేశారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇసుక వేలం



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** ఇటీవలి నిర్మల్ గ్రామీణ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో అక్రమంగా పట్టుబడ్డ 35 ట్రాక్టర్ల ఇసుకను వేలంపాట సోమవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా మంజులాపూర్ సమీపంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు. కాగా 64700 రూపాయలకు ఇసుకను వేలం పాటలో షేక్ ముబీన్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో నిర్మల్ గ్రామీణ మండలం తహసీల్దార్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, నిర్మల్ గ్రామీణ ఎస్సై లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం తనిఖీ

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తనిఖీ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాగ్రి భద్రత పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుతున్న సామాగ్రి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కే కన్వెన్షన్ లో సోమవారం జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ MLC అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కర్ణాకర్ కాంగ్రెస్ నాయకులు కె కె మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్ విద్యార్థి నాయకులు బల్మూర్ వెంకట్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బస్సు ఢీకొని యువకుడు మృతి...



**చట్టం కొల్చారం :** కొల్చారం గ్రామ శివారులోని లోతు వాగు కు సుమారుగా 200 మీటర్ల దూరంలో మృతుడు అగు బసవన్న గారి రాజేందర్ తండ్రి లేట్ రామచంద్రయ్య 26 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి ప్రైవేట్ జాబ్ గ్రామం కన్నారం అమ్లెట్ ఆఫ్ మహమ్మద్ నగర్ గారు నిన్న తేదీ 16 .02.2025 నాడు ఉదయం అందాజాఎనిమిది గంటలకు తన సొంత పనుల నిమిత్తం తన పల్సర్ బైక్ నెంబర్ TS 35E6579 పై మెదక్ వెళ్లి పనులు ముగించుకొని తిరిగి కన్నారం గ్రామానికి వెళుచుండగా మార్గమధ్యలో కొల్చారం గ్రామ షివారులోని లోతు వాగు కు సుమారుగా 200 మీటర్ల దూరంలో కి రాగానే ఎదురుగా అనగా హైదరాబాద్ వైపు నుండి ఆర్టీసీ బస్సు నెంబర్ TS 08 UH 2346 గలదాని డ్రైవర్ తన బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి టక్కరి ఇవ్వగా మృతుడు ఎగిరి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి. మృతుడి మేనమామ ఆకు పడాల సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐపి మొహమ్మద్ గౌస్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

## పాత్రికేయూనీ పెళ్లికి నారాయణరావు పటేల్ ఆశీర్వచనం

**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలం లోని బాసర పాత్రికేయుడు రాజు వెడ్స్ రీతి వారి వివాహానికి హాజరై అనంతరం వారికి తమ దివ్యమైన ఆశీస్సులు అందించి నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖంగా ఉండాలని కోరుతూ ఆ స్టయరుగెలతో ఉండాలని కోరుతూ ఆశీర్వచనం అందించారు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ వారితో పాటు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ, మాజీ ఎంపీపీ భోజరామ్ పటేల్, జంగం రమేష్,శ్రీనివాస్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలి.
- లెఫ్ట్ పోచంపాడ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన
- విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి లెక్కలను విద్యార్థులచే చేయించారు. పరీక్షలు సమీపిస్తున్నందున ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటూ పరీక్షలకు సిద్ధంకావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సిలబస్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. విద్యార్థులందరూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. సబ్జెక్టుల్లో ఎటువంటి సందేహాలు ఉన్నా ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్, అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ పశుపశునాథ్ జాతరకు ఆహ్వానం



**మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్**

**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముదురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ స్వగృహంలో సోమవారం ముధోల్ మండలంలో ని పశుపతినాథ్ శివాలయం కమిటీ సభ్యులు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ కు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం ముధోల్ మండల కేంద్రంలోని పురాతన ఆలయమైన శ్రీ పశుపశునాథ్ ఆలయంలో జరిగే జాతర వేడుకలకు ఆహ్వానాన్ని అందించారు దీనితో స్పందించిన మాజీ శాసనసభ్యులు నారాయణ రావు పటేల్ తప్పనిసరిగా వస్తానని తెలిపారు. ఈనెల 25 నుండి 27 వరకు శివరాత్రి జాతర ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ, వి విటల్, జె వెంకటేష్, టి దసరత్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టభద్రుల అభ్యర్థికి మొదటి ఓటు వేసి గెల్పించండి



**చట్టం న్యూస్ మోస్రా:** నిజామాబాద్ జిల్ల మోస్రా మండల కేంద్రంలో బీజేపీ పట్టభద్రుల అభ్యర్థి అయినటువంటి డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డి తార్పున ఓటర్లను కలిసి వారి యొక్క సమస్యలను అలాగే బీజేపీ అభ్యర్థి తన సేవ సంస్థ అయినటువంటి యస్ అర్ సంస్థ ద్వారా విద్యార్థులకు యూనిఫాం లు , నోట్ బుక్స్ , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు అలాంటి వ్యక్తి కి మొదటి ప్రాధాన్యత ఓటును ఇచ్చి భారీ మెజారిటీ తో గెల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ పట్టభద్రుల ఉమ్మడి జిల్లా ఇంఛార్జి పెద్దోళ్ళ గంగా రెడ్డి మోస్రా మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రదాత...

### తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ ప్రదాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ శాఖలో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మొదటి బైపాస్ రహదారిలో దాదాపు 100 మొక్కలను నాటి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్నకు అత్యంత ప్రీతికర మొక్కైనా కోడె ముక్కును చెల్లించి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామని తెలిపారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటిలో బ్లడ్ క్యాంప్ నిర్వహించి దాదాపు 15మంది నాయకులు, కార్యకర్తలు, మాజి ప్రజా ప్రజాప్రతినిధులు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజి కౌన్సిలర్లు నిమ్మచెట్టు విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, ముద్రకోళ వెంకటేశం, జోగిని శంకర్, నరాల శేఖర్, కొండ కనకయ్య,నీరటి మల్లేశం, పోలాస నరేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, చిటి సంధ్యరావు, మంతె సందీప్, సయ్యద్ ఉమర్, రఫిక్, దమ్మ భాస్కర్, రహీమ్, తీగల హరిష్, రాకేష్, శీలం విజయ్, పోతు ఆనీల్, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, గుడిసె సదానందం, ఆనీల్, సాయి, గగన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహం ఆరోగ్య శిబిరం రాజంపేట



**చట్టం :** మండలంలో కేజీబీవి బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈమె మాట్లాడుతూ 224 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 67 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి హెడ్మాస్టర్, సూపర్వైజర్ మంజూర్, నాగలక్ష్మి ఏఎన్ఎం, సబిత ఎ ఎన్ ఎం పాల్గొన్నారు.

## సంచలన పథకాల సాధకుడు కేసీఆర్

**అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం...**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం 17, ఫిబ్రవరి తెలంగాణ పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుంఆర్ట్ గ్యాలరీ లో "తెలంగాణ జాతిపిత కేసీఆర్" క్యాన్వాస్ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం నేడు అవిష్కరించిరి. తదుపరి మాట్లాడుతూ కేసీఆర్ పుట్టుకే తెలంగాణ రాష్ట్ర సంచలన చరిత్ర. అనచబడ్డ భూమిలోనే ఉప్పెనలా ఎగిసిపడ్డ తెలంగాణ రాష్ట్ర సాధన ఉధ్యమ అధినేత తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్ర జాతిపితగా సుస్థిర పాలన కొనసాగినది. నిరుద్యోగ సమస్యలను ఉద్యోగ విమర్శలను అధిగమిస్తూ ఐకమత్యం తో ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తూ రైతు బిడ్డగా, రైతు బంధువుగా,రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, శిశుసంరక్షా కేసీఆర్ కిట్టు, కంటివేలుగు, నీటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం గావిస్తూ పాడిపంటలతో బంగారు తెలంగాణకు బాటలువేస్తూ జాతీయ రాజకీయాల్లో అవినీతిపై విరుచుకపడుతూ మంచివైపు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ కు హ్యూమానిటి పెయింటర్ రుస్తుం కలర్ఫుల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, సాధిక్ మహ్మద్, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చట్టం రామగుండం కమిషనరేట్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికల హాజరు శాతం, మధ్యాహ్నం భోజన పథకం అమలు, విద్యార్థినులకు అందుతున్న విద్య బోధన తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, పనిచేసే ఉపాధ్యాయుల హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని, హాజరు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బిల్లులు త్వరగా జనరేట్ చేసి చెల్లింపులు జరిపేందుకు కూడా ఎఫ్.ఆర్.ఎస్ హాజరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని, ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠ్యాంశాలు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా బోధన జరగాలని అన్నారు. 10వ తరగతి పాఠశాల విద్యార్థినిలు మంచి మార్కులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల అంచనా వ్యయంతో వేసవి కార్యాచరణ ప్రణాళిక



**చట్టం రామగుండం :** ఈ వేసవి కాలంలో నీటి కొరతకు సంబందించి ఎలాంటి ఫిర్యాదు రాకుండా మరింత మెరుగ్గా సేవలందించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. వార్డు అధికారులు , నీటి సరఫరా విభాగం అధికారులు , సిబ్బందితో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్న నేపధ్యంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికీ పైప్ లైన్ ద్వారా తగినంత నీటి సరఫరా జరగాలని అన్నారు. నీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీలను యుద్ధ ప్రాతిపాదికన అరికట్టాలని అన్నారు. పైప్ లైన్ల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి జాబితా తయారు చేసి సమర్పిస్తే తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. నీటి సరఫరాలో ఏ సమస్య వచ్చినా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. నల్లా బిల్లుల బకాయలు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన నేపధ్యంలో లైన్ మెన్లు , బిల్ కలెక్టర్ లు వార్డు అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోజువారీ లక్ష్యం ప్రకారం తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. వినియోగదారులు కూడా ఇంటి ముందుకు వచ్చే బిల్ కలెక్టర్ కు లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లో నల్లా బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. బిల్లులు చెల్లించని వారి నల్లా కనెక్షన్ తొలగించడం జరుగుతుందని అన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com